నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 28 ఆగస్టు 2024


# విద్యార్థుల తల్లిదండ్రులు అధైర్యపడొద్దు



## ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత ఘటనపై కలెక్టర్, అధికారులతో మాట్లాడిన మంత్రి స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. ఘటనపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్వామి తెలియజేశారు.

# సౌర విద్యుత్తు వినియోగం పెరిగేలా చర్యలు


## 'పిఎం సూర్య ఘర్ ముస్త్ బిజిలీ యోజన' పథకం అమలుపై సమీక్ష
## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 'పిఎం సూర్య ఘర్ ముస్త్ బిజిలీ యోజన' పథకం అమలుపై మంగళవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో ఆమె జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం ఉద్దేశం, లక్ష్యాలు, గృహాలు, కార్యాలయాలు, పరిశ్రమలలో సౌరవిద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసే విధానం, అందుబాటులోకి తెచ్చేందుకు అనుసరించాల్సిన విధానాన్ని అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. కాగా, ప్రస్తుతం జిల్లాలో సౌర విద్యుత్ వినియోగ పరిస్థితి, విస్తృత స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు ఉన్న అవకాశాలపై ఆమె ఆరా తీశారు. ఈ దిశగా ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని వారికి దిశా నిర్దేశం చేశారు. సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గురించి కూడా ప్రజలకు వివరించాలని కలెక్టర్ చెప్పారు. దీనిపై ఏ.పి.సి.పి. డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ మాట్లాడుతూ మన జిల్లాలో టంగుటూరు మండలంలోని తూర్పునాయుడుపాలెం, తాళ్లూరు మండలంలోని తూర్పుగంగవరం, పామూరు మండలంలోని

మిగతా 3లో

# జగన్‌రెడ్డి పాలనలో అప్పుల్లోకి డిస్కంలు



## అనాలోచిత నిర్ణయాలే అప్పులకు కారణాలు
## వాటి అప్పులు తీర్చడానికి మళ్లీమళ్లీ అప్పులు
## డిస్కంలు గాడిలో పెట్టేందుకు చర్యలు: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: జగన్‌రెడ్డి పాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో కాలంలో డిస్కంల అప్పులు అంతకంతకు పెరిగాయని విమర్శించారు. డిస్కంల అప్పులు పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి జగన్‌రెడ్డి ప్రజల రక్తం తాగారని మండిపడ్డారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లలో ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచలేదని గుర్తుచేశారు. అయితే జగన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు. డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా డిస్కంలకు ఒరిగిందేమీ లేదన్నారు. అంతేగాకుండా వైసీపీ హయాంలో అప్పులు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కానీ నడపలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు, ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34,954 కోట్లు బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసీపీ ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని

మిగతా 3లో




## దిరిశాల కాశ్విక్ పుట్టినరోజు - అన్న క్యాంటీన్లో ఉచిత భోజన సదుపాయం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: దిరిశాల రాఘవయ్య మనవడు దిరిశాల కాశ్విక్ (అంకు) పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం బాపట్ల పట్టణంలోని అన్న క్యాంటీన్ కు మధ్యాహ్నం భోజనానికి వచ్చిన వారందరికీ ఉచితంగా భోజనం అందించారు. రాఘవయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మారి అన్న క్యాంటీన్లు ప్రారంభం కావడం అన్నార్తులలో ఎంతో ఆనందం నిండి ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆనందదాయకమన్నారు. సత్యశోధన సంస్థ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంతో సంపద ఉన్నప్పటికీ ఈరోజు కూడా ఆకలితో అలమటించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతో చేయూతనిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో తమలపాకుల భాస్కరరావు, ముత్యాల రామకృష్ణ, డేరా రమేష్, బండి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌కి లక్ష రూపాయల విరాళం అందజేత



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : అన్ని దానాలలో కంటే అన్న దానం మిన్న అన్నట్లుగా అన్నదాన కార్యక్రమం చేయకపోయినా చేసే వారిని ప్రోత్సహిస్తూ నిజాంపట్నం గ్రామానికి చెందిన నాళం సత్యనారాయణ (అంకుల్) అన్నా క్యాంటీన్ కి లక్ష రూపాయలు విరాళంగా జడ్పిటిసి నర్రా సుబ్బయ్య నేతృత్వంలో మంగళవారం విజయవాడలోని రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రిఅనగాని సత్యప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్లో పేద ప్రజలకు రుచికరమైన భోజనం పెట్టి ఆకలి తీరుస్తుందని ఆకర్షులై నిజాంపట్నంలోని ఒక చిన్న బుక్ స్టాల్ నడుపుకుంటున్న నాళం సత్యనారాయణ (అంకుల్) అనే వ్యక్తి సహృదయంతో విరాళం ఇయ్యటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తో పాటు ఆర్యవైశ్యులు ఆలపాటి బుల్లిబాబు, నాళంఅనీల్, టిడిపి కార్యకర్తలు నక్కలపాలు రాజు, ఆది మహేష్ ఉన్నారు.

## సూపరింటెండెంట్ కుమారుని వివాహ వేడుకలలో పాల్గొన్న తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు పట్టణం ఎటుకూరు రోడ్డులోని వివాహ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభోగంగా జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు సూపరింటెండెంట్ దన్నాసి ఆనందరావు కుమారుడు చైతన్య కుమార్ సజ్ఞాన కుమారి ల వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. శుభా కాంక్షలు తెలియ జేసిన వారిలో పొన్నూరు అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మస్తాన్, రేపల్లె అసోసియేషన్ అధ్యక్షులు శుభాని బేగ్, నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్, గుంటూరు టి ఏ ఎస్ ఏ క్యాంటీన్ మేనేజర్ శంకరయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి నరసింహం, గుంటూరు అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, రుక్మదర రావు, డి వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా, షేక్ సుభాని మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# కుందేరు వాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు





బాపట్ల, మేజర్‌న్యూస్: కుందేరు వాగుపై బ్రిడ్జి నిర్మా ణం కొరకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల మం డలం కావూరి వారిపాలెం వద్ద కుందేరు వాగుపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పరిశీలిం చారు. అనంతరం రాయల్ మెరైన్ రొయ్యల ఫ్యాక్టరీని పరిశీలించారు. అక్కడ నుంచి ఎగుమతి అవుతున్న రొయ్యల సరుకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది భద్రత ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కావూరిటవారిపాలెం ప్రజలకు అవస రమైన బ్రిడ్జి నిర్మించడానికి అన్ని చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ చెప్పారు. 118 సర్వేనెంబర్ లోని భూమి లో బ్రిడ్జి ఉండడంపై ఆరా తీశారు. బ్రిడ్జి శిథిలావస్థకు చేరడ ంతో దానిని తొలగించి అదే ప్రాంతంలో నూతనంగా బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. రూ.ఐదు కోట్ల నిధులతో ప్రాథమికంగా అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిం చామన్నారు. ఆర్అండ్ బి ఆధీనంలో బ్రిడ్జి నిర్మిం చాల్సి ఉందన్నారు. కుందేరు వాగు ఆక్రమణలకు గురి కావడం, వాగు భూమిలోనే కొందరు వ్యక్తులు పంటలు సాగు చేయడంపై కలెక్టర్ ఆరా తీశారు. వాగు పరివా హక ప్రాంతం ఆక్రమణలకు గురి గాకుండా సర్వే చేసి సరిహద్దు రాళ్లు వేయాలని సంబంధిత అధికా రులను ఆయన ఆదేశించారు. ఆర్డీవో జి రవీందర్, జలవనరుల శాఖ ఈఈ మురళి కృష్ణ, డిఇ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## కొలసాని వేణు మిత్ర బృందానికి అభినందనలు తెలిపిన తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లో ఇటీవల జులై నెలలో యుద్ధ విన్యాసాలలో పాల్గొంటూ అకాల మరణం చెందిన బాపట్ల పట్టణానికి చెందిన అమర సైనికుడు రజ్జు భాషా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవటానికి రజ్జు భాషా చిన్ననాటి స్నేహితుడు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యుడు కొలసాని వేణు, సైన్యంలో గల తన మిత్ర బృందం తో కలిసి 50,000/- (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించటం చాల గొప్ప విషయం అని తెలియ జేసి, పెద్ద మనసుతో సహాయం చేసిన ప్రతి వ్యక్తికి బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున అభినందనలు తెలియ జేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా అమర జవాన్ రజ్జు భాషా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, మానవత్వంతో స్నేహ ధర్మాన్ని పాటిస్తూ తమ కుటుంబానికి ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ సైనికుడు కోలసాని వేణు వారి మిత్ర బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ కన్నీళ్లపర్యంతం అయ్యారు. రజ్జు బాషా కుటుంబ సభ్యులకు ఎలాంటి అవసరమున్న వేణుతో పాటు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అండగా ఉంటుంది అని అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులతో కలిసి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీని యర్ మాజీ సైనికులు కోలసానీ వెంకటరావు, అసోసియే షన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద మొదలగువారు పాల్గొన్నారు.

# రూ.50 వేలు విలువగల పుస్తకాలు అందజేత



నగరం, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులు ఉన్నత చదువులకు అవసరమయ్యే జ్ఞానాన్ని పెంపొందించుకుని తమ భవిష్యత్తును బంగారుబాటగా మలచుకోవాలని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. మంగళవారం పేద విద్యార్థులకుఉపయోగపడే ఎన్ఈఈటి, జెఈఈ తదితర మెయిన్ పరీక్షలకు ఉపయోగపడే సుమారు రూ.50 వేలు విలువగల పుస్తకాలను కళాశాల లైబ్రరీకి ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ బహూకరించటం శుభపరిణామన్నారు. ఎంతో వ్యయంతో కూడిన కోచింగ్ సెంటర్లలో తర్ఫీదు పొందలేని విద్యార్థులు ఈ పుస్తకాల పఠనంతో అత్యున్నత మార్కులు పొందేందుకు ఓ చక్కని మార్గమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ నర్రా వెంకట కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారాయణ, కార్యాలయ ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ అనగాని శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ప్రముఖులు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం దర్శి పెద మస్తాన్ నగర్ 34వ వార్డ్ లో శ్రీకృష్ణుని దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నందు జరిగే కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట నారాయణ,బండి శ్రీనివాసరావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మందపాటి ఆంద్రేయ, ఇనగంటి గాంధీ, తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఈ పూజా కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, బాపట్ల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాపట్ల జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ వడాలశెట్టి నిర్మల్ కుమార్, ప్రముఖ మీడియా రిపోర్టర్ బత్తుల సురేష్, ఆంధ్ర ప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ ఉద్యోగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు పూజా కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అన్నం సతీష్ ప్రభాకర్ ప్రారంభించారు.





## శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి వెనుక హిందూ సేన ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి విగ్రహానికి బుర్లె శివకుమార్ అన్నపూర్ణ, నాళం నరేష్ దంపతులు, కుమారి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం లో యువత ఆనందోత్సవాలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షులు నాళం నరేష్, ఒకలగడ్డ విష్ణు, చందోల్ శ్రీనాథ్, ఒక్కలగడ్డ పవన్, సాయి, అఖిల్, భక్తులు పాల్గొన్నారు.

## సాధనమండలిలో కృష్ణాష్టమి వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమంలో మంగళవారం కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం తిరుమల-తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సహకారంతో "గోపూజ" నిర్వహించారు.అనంతరం జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మకు పురుష సూక్తులతో అభిషేకములు జరిగాయి. నారాయణోప నిషత్తు శ్రీకృష్ణ చాలీసా మధురాష్టకం పారాయణ నిర్వహించిన అనంతరం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సహకారంతో సంకీర్తన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం 12 గంటల కు"ఉట్టి" మహోత్సవం మరియు కోలాటం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జగన్‌రెడ్డి పాలనలో అప్పుల్లోకి డిస్కంలు

**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. వాటి పనితీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటింగ్‌లో కూడా మన డిస్కంలు 'ఏ' నుంచి బీ,సీ,డీ కేటగిరిలకు పడిపోయినట్లు గుర్తుచేశారు. రేటింగ్ పడిపోవడంతో అప్పులపై వడ్డీ రేటు కూడా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు నాయుడు విధానపరమైన నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరులో 'ఏ' రేటింగ్ ఉండేవని గుర్తుచేశారు. విభజన సమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని సవాళ్లు మనకు కొత్తేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్ఠం చేయడంలో చంద్రబాబు నాయుడుకు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్ ల్లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన, మా పనికి తగ్గ ఫలితాలు రానున్న రోజుల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టిపరిస్థితిల్లో కూడా ప్రజల మీద అధిక భారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## సౌర విద్యుత్తు వినియోగం పెరిగేలా చర్యలు

**మొదటి పేజీ తరువాయి** కంబాలదిన్నె, మార్కాపురం మండలంలోని వేములకోట, జరుగుమల్లి మండలంలోని పాలేటిపాడు గ్రామాలను ఈ పథకం కింద మోడల్ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ గ్రామాలలో సత్వరమే సౌర విద్యుత్ వ్యవస్థను విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలపైనా వీటిని ఏర్పాటు చేయాలని, అగ్రికల్చర్ ఫీడర్స్ మరియు మిక్స్డ్ ఫీడర్స్‌నూ సౌర విద్యుత్ పథకాన్ని వేగంగా అమలులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు సబ్సిడీ డబ్బులు కూడా త్వరగా జమ అయ్యేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి తాను ఈ పథకంపై సమీక్షిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం. డి.రమేష్, డి.ఆర్.డి.ఏ. పిడి వసుంధర, జడ్పీ సిఈఓ మాధురి, నెడ్క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్, విద్యుత్ శాఖ అధి కారులు, సోలార్ పవర్ సిస్టం వెండర్లు పాల్గొన్నారు.

## ఎముకల ఆరోగ్యానికి ఈ ఆహారాలు కచ్చితంగా తినాల్సిందే

ఎముకలు దృఢంగా ఉండాలంటే సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే కాల్షియం మాత్రమే కాదు, విటమిన్ డి, విటమిన్ కె, విటమిన్ ఎ, ప్రొటీన్, జింక్ వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు ఎముకల పెరుగుదలకు చాలా ముఖ్యమైనవి. 25 ఏళ్లు దాటినప్పటి నుంచి ఎముకల ఆరోగ్యం మెల్లిమెల్లిగా తగ్గుతుంది. అందుకే అప్పుడు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా మహిళలు ఈ విషయంల చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే.



**బాదం:** బాదంపప్పులో క్యాల్షియం, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. బాదం పప్పును నానబెట్టి లేదా పాలలో మెత్తగా తినవచ్చు. ఎముకల నిర్మాణంలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో విటమిన్ కె ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బాదంపప్పు వంటి విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఎముకలు దృఢంగా మారడంతోపాటు పగుళ్లను నివారించవచ్చు.

**గుడ్లు:** గుడ్లలో విటమిన్ డి మంచి మొత్తంలో ఉన్నందున ఎముకలను బలోపేతం చేస్తుంది. గుడ్డులో విటమిన్ డి ఉండటం వల్ల ఎముకలు బలపడతాయి. కాల్షియం శోషణకు మరియు సరైన ఎముక ఆరోగ్యాన్ని నిర్వహించడానికి విటమిన్ డి అవసరం.

**మునగ ఆకులు:** మునగ ఆకులలో కాల్షియం మరియు ఐరన్ ఉంటాయి. ఈ రెండు ఖనిజాలు ఎముకల నాణ్యతను పెంచుతాయి. నిజానికి, ఇది బోలు ఎముకల వ్యాధి మరియు ఆస్టియో ఆర్థరైటిస్‌ను కూడా నిరోధించడంలో సహాయపడుతుంది.

**జీలకర్ర:** ఇది ఎముకల సాంద్రతను పెంచడంలో మరియు బోలు ఎముకల వ్యాధిని నివారించడంలో సహాయపడే కాల్షియం యొక్క మంచి మూలం కాబట్టి ఇది ఎముకల ఆరోగ్యానికి మంచిది.

**రాగి:** రాగుల్లో పొటాషియం, ఫాస్ఫరస్, కాల్షియం మరియు ఐరన్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఎముకల సాంద్రత, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన అంశాలు. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**బీన్స్, పప్పులు:** బీన్స్, కాయధాన్యాలలో ఫైబర్, ప్రొటీన్, ఇతర ఖనిజాలు అధికంగా ఉంటాయి. సోయాబీన్స్, గ్రీన్ బీన్స్, ఎర్ర మిల్లెట్, బఠానీలతో సహా బీన్స్, కాయధాన్యాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది.





# మహిళా సిబ్బంది ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన జిల్లా ఎస్పీ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం, సమాజం బాగుంటుందని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఒంగోలు పట్టణంలోని పలు హాస్పిటల్స్ సహకారంతో మంగళవారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మహిళా పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్స్ వారి కుటుంబ సభ్యులకు, డిపివో మహిళా సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, గైనకాలజీ, కార్డియాలజీ, అర్థోపెడిక్, డెర్మటాలజీ, డెంటల్, ఆప్తమాలజీ, పీడియాట్రిక్, షుగర్, థైరాయిడ్, న్యూరో, జనరల్ సర్జరీ, బిఎండి టెస్ట్, ఈసీజీ, జనరల్ మెడిసిన్, మొదలైన విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లు బృందంచే 263 మహిళా సిబ్బందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స చేసి ఉచితంగా మెడిసిన్ అందించారు. మహిళలకు వచ్చే సెర్వికల్, గర్భాశయ ఇతర క్యాన్సర్ లక్షణాలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, హెచ్‌పివి వ్యాక్సిన్ గురించి డాక్టర్ ప్రతిమా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, మహిళలు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినా కుటుంబ సభ్యులు బాధపడతారని గోప్యంగా ఉంచుతారని, ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే నిర్లక్ష్యం చేయరాదని, వెంటనే తగిన వైద్యం చేయించుకోవాలని సూచించారు. పోలీస్ ఐ.డి కార్డు ద్వారా మూడేళ్ల వరకు రూ.100 విలువ గల ఓపి ద్వారా తమ హాస్పిటల్‌లో చూపించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు శ్రీరామ్ హాస్పిటల్ గత మెడికల్ క్యాంప్‌లో తెలియజేసి ఉండగా వెంకట రమణ హాస్పిటల్ వారు పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు ల్యాబ్ టెస్ట్‌లపై 30 శాతం, కంటి అద్దాలపై 25 శాతం రాయితీలు, అలాగే ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారు డాక్టర్ కన్సల్టేషన్ పైన 50 శాతం డిస్కౌంట్, యూనిట్ లో చేసే ల్యాబ్ పరీక్షల పైన 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఈ మెడికల్ క్యాంపులో తెలిపారు. ప్రసాద్ హాస్పిటల్ ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాస రావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతా రామరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డాక్టర్లు ప్రతిమా, ఆంజనేయులు రెడ్డి, భారతి కొల్ల వెంకట రవీంద్రారెడ్డి, మువ్వల జోత్స్న, శ్యామసుందరి, మన్నం వీరయ్య చౌదరి హాస్పిటల్ డాక్టర్ వీరయ్య చౌదరి (స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఐ.హెచ్ఏ అండ్ జాయింట్ సెక్రెటరీ ఆఫ్ ఏపీ నర్సింగ్ హోమ్ అసోసియేషన్), వెంకట రమణ హాస్పిటల్ డాక్టర్లు సుబ్రహ్మణ్యేశ్వరి, సందీప్, ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్లు జయ శేఖర్, త్రిలోచన్ సాయి, మహేష్ స్పయిన్ సెంటర్ డాక్టర్ దివ్య వారి సిబ్బంది, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం జన్మన్‌పై అవగాహన కల్పించాలి: ఎం.నాసర్‌రెడ్డి

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పనుకుమడుగు చెంచుగూడెంలో పీఎం జన్మన్ కార్యక్రమంనకు మండల నోడల్ ఆఫీసర్ దోర్నాల మండల పరిషత్ అధికారి ఎం.నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు హార్టికల్చర్ ఆఫీసర్ కే.ధనుంజయ్ మాట్లాడుతూ పీఎం జన్మన్‌లో భాగంగా గిరిజనులకు 11 రకాల అందరికీ పక్కా ఇల్లులు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, గ్రామ గ్రామానికి రహదారులు, ప్రతి ఇంటికి విద్యుత్తు, అందరికీ విద్య నాణ్యమైన విద్య, నైపుణ్య వికాశం, అందరికీ ఆరోగ్యం, అందరికీ పౌష్టిక ఆహారం, జీవనోపాదులను మెరుగుపరచటం, ప్రచార సాధన సౌకర్యాలు కల్పించటం మొదలగు అటువంటి గురించి వారికి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ అధికారి



అయినటువంటి ఎం.నాసర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి 11 రకాలను అందించే మౌలిక సదుపాయాల అన్నింటిని మండలంలోని చెంచుగూడెంలోని చెంచులకు అందరికీ అందే విధంగా చేస్తానని చెంచు ప్రజలకి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐటిడి ఎంజిఎన్ఆర్ఇఎస్ సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్, మేజర్ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, వెలుగు కోఆర్డినేటర్ కొండే పోగు మోహన్, సచివాలయం 4వ సిబ్బంది ఆదర్శ ఎన్జీవో కరుణాకర్ పాల్గొనడం జరిగింది.

## పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ



వెలిగండ్ల, మేజర్ న్యూస్: పశువైద్యశాలను ఏడి అరుణ మంగళవారం సందర్శించారు. వెల్లిగండ్ల మండలానికి 25 గోకులం షెడ్లు హనువంతుల పాడు మండలానికి 25 షెడ్లు మంజూరైనట్లు ఆమె తెలిపారు. రైతు నుంచి పది పర్సెంట్ తీసుకొని 90శాతం ప్రభుత్వం వారు ఈ షెడ్లకు సబ్సిడీ ఇస్తుందని ఆమె అన్నారు. రెండు మండలాల్లో ఉన్న పశువైద్యశాలు బాగా పనిచేస్తున్నాయని అక్కడ పనిచేస్తున్న గోపాల మిత్రులు కూడా విధులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. సబ్సిడీపై వచ్చే పశుపోషక విత్తనాలు మేతను సకాలంలో అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి హనుమాన్ సాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశంలో దద్దాల

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నారాయపల్లి గ్రామానికి చెందిన కేతనబోయిన కాశయ్య ఒంగోలులో నూతన గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు సత్యనారాయణ వ్రతంలో కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి, మండల బీసీ నాయకులు మద్ది తిరుపతయ్య, గాయం వినయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, చింతం శ్రీను, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మిల్లుల్లో రేషన్ బియ్యం నిల్వ ఉంచరాదు: జేసీ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మిల్లుల్లో ఏ విధమైన రేషన్ బియ్యం నిల్వలు ఉంచరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ సూచించారు. జిల్లా పౌర సరఫరా అధికారి ఉదయ భాస్కర్ రైస్ మిల్లుల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వారు కేంద్ర ప్రభుత్వం పోర్టల్‌లో స్టాక్ వివరాలు ఆన్లైన్ నమోదు చేసే విధానం ఉదాహరణతో వివరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు పారదర్శకంగా నిల్వలు వెల్లడించాలని, ఏ విధమైన పొరపాట్లకు తావు ఇవ్వరాదని హెచ్చరిక జారీ చేశారు. ఏ క్షణంలో తనిఖీ చేసిన నిల్వలు సరిపోవాలని, మిల్లులలో ఏ విధమైన రేషన్ బియ్యం నిల్వ ఉంచరాదు అని తెలియచేశారు. అవకతవకలకు పాల్పడవద్దు, పాల్పడితే 6A కేసులు నమోదు తప్పదు అని హెచ్చరించారు. మిల్లర్లకు పెండింగ్ వున్నా అన్ని బిల్లులు పాస్ చేసాము అని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా పౌర సరఫరా అధికారి లేదా జిల్లా పౌర సరఫరాల మేనేజర్‌ని సంప్రదించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా సీఎంఆర్ మిల్లుల అధ్యక్షులు చుండూరు రవి, రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ ఇతర మిల్లర్లు సహాయ సరఫరా అధికారులు పుల్లయ్య, రవి, ఎన్‌ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో గోపూజ



ఒంగోలు, మేజర్‌న్యూస్: గో కులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామ కృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారిల ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమంతో పాటు యాదవ రాజుల సన్మాన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు.శ్రీకృష్ణుని విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు.పలువురు భక్తులు గో పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో యాదవ రాజులు సన్నిధి గొల్లలు నరసింహారావు, శ్రీనివాసరావు, లాయర్ ధనవర్మ, జడా హర్షిల్, శ్యాం ప్రసాద్ , చావలి రాజేష్, రమణయ్యలను నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. శ్రీవారికి 21రకాల ప్రసాదాలను పండ్లను నివేదన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: ఎస్పీ





బాపట్ల, మేజర్‌న్యూస్: గంజాయి, మద్యం, ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఆగష్టు 27న మంగళ వారం జిల్లా ఎస్పీ జిల్లాలోని పోలీస్ అధికారులతో ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలు నందు నేర సమీక్ష సమావేశం నిర్వహించినారు. గంజాయి, ఇసుక, మద్యం అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి, కేసుల దర్యాప్తు వేగంగా నిర్వహించడానికి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవలసిన చర్యల గురించి, మిస్సింగ్ కేసులను ఛేదించే విధానం గురించి ఇతర అంశాల గురించి ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్షించి తగిన మెలకువలు, సూచనలు ఇచ్చారు. ఈ సమావే శంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. ప్రతివారం ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. గంజాయి, మద్యం అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహన తనిఖీలను నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో వాహన తనిఖీలు, లాడ్జి లు, హోటల్ లు, దాబాలు, రెస్టారెంట్లను తనిఖీలు చేయడం వల్ల ఆర్థిక నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని, నేరాలకు పాల్పడిన, పాల్పడే అవకాశం ఉన్న నేరస్తులను గుర్తించవచ్చునని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో, నిర్మానుష ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు అంకితభావంతో నిర్వహించాలన్నారు. తద్వారా పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ అవుతుందన్నారు. ప్రజలు వారి సమస్యలను స్వేచ్ఛగా, నిర్భయంగా వెల్లడించడానికి అవకాశం ఉంటుంద న్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుని ప్రతిమలను ఏర్పాటు చేసుకునేవారు పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలన్నారు. విగ్రహం ఎత్తు, ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు, కమిటీ నెంబర్లు ఎవరు, ఆ ప్రదేశంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారా, విగ్రహాన్ని ఎప్పుడు నిమజ్జనం చేస్తారు, ఎక్కడ చేస్తారు, విద్యుత్ శాఖ వారి నుండి అనుమతి ఉందా వంటి విషయాలను క్లుప్తంగా పొందుపరచాలన్నారు. ఉత్సవాలు ఊరేగింపులు చేసుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలన్నారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ హుండీ, ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను ఛేదించి ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి 6.7 కేజీల వెండి, 10 ద్విచక్ర వాహనాలను రికవరీ చెయ్యడంలో విశేష కృషి చేసిన సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి.ప్రేమయ్య, ఐటీ కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, చుండూరు పోలీస్ స్టేషన్ కు చెందిన ఏ.ఎస్.ఐ రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ టి.సూర్య ప్రకాష్, సీసీఎస్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ లు కె.చిరంజీవి, సిహెచ్.నవీన్, బి.వాసు, ఎస్.కోటేశ్వర రెడ్డి, ఐటీ కోర్ కానిస్టేబుల్ కె.రాము లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతిని, ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, రేపల్లె డిఎస్పి టి.మురళికృష్ణ, బాపట్ల డిఎస్పి గోగినేని.రామాంజనేయులు, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఏఆర్ డిఎస్పి ఎస్.చంద్రమోహన్, ఎస్.బి సిఐ జి.నారాయణ, డిసిఆర్బి సిఐ బాల మురళీకృష్ణ, జిల్లాలోని సిఐలు, ఆర్.ఐ లు, ఎస్ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అపెక్స్‌లో ఘనంగా ఛైర్మన్ మండాది శ్రీనివాసరెడ్డి వర్ధంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సుజాతనగర్‌లోని అపెక్స్ హైస్కూల్ స్కూల్ ఫౌండర్ ఛైర్మన్ కీర్తి శేషులు మండాది శ్రీనివాస రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జనసేన నగర అధ్యక్షులు, సమతా నగర్ కార్పొరేటర్ మలగా రమేష్, మెగాస్టార్ చిరంజీవి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అడుసుమల్లి వెంకట్రావు, పాఠశాల కరస్పాండెంట్ కే. శివకోటి రెడ్డి, జెసిఐ మాజీ జోన్ ప్రెసిడెంట్ శ్రీయం శేఖర్ బాబు, జానుడి లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ నూక తోటి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. పూలమాల వేసి అశ్రు నాయనాలతో పుష్పాంజలి ఘటించారు. ఇదే వేదికపై విద్యార్థి ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రముఖులు మాట్లాడుతూ ఏ పాఠశాలలో లేనివిధంగా సాధారణ ఎన్నికలను తలపించే విధంగా విద్యార్థి ఎన్నికలను విజ యం సాధించిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారం ఇంత ఘనంగా చేయడం ఇదే మొదటిసారి అని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో జరిగిన రెజలింగ్ ఛాంపియన్‌షిప్ లో గెలుపొందిన క్రీడాకారులను సన్మానించి గోల్డ్ సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ ను సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలోని అపెక్స్ విద్యార్థులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఎమ్మెస్సార్ లైబ్రరీ ప్రముఖులు ప్రారంభించారు. ఈ గ్రంథాలయంలో ఐఐటి జేఈఈ మెయిన్స్ నీట్ సివిల్ సర్వీసెస్ సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన పుస్తకాలు రామాయణం మహాభారతం రాజ్యాంగానికి సంబంధించిన పుస్తకాలను ప్రముఖులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్రా గా పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర కార్యక్రమానికి నాంది పలికిన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలను సెప్టెంబర్ 2 న ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించాలని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ కోరారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆమె మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినం రోజున వేడుకలు,సహాయ కార్యక్రమాలు మాత్రమే కాకుండా రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర గా మార్చేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు మీ ప్రాం తా టన్ని పరిశుభ్రంగా చేసే కార్యక్రమా న్ని చేపట్టాల్సిందిగా జన సైనికులకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి మనిషి తన జీవితంలో కనీసం 100 మొక్కలు నాటే విధంగా ప్రణాళి కలు రూపొందించు కోవాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రము గా తీర్చిదిద్దేనందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆ విధంగా పవన్ కళ్యాణ్ ఆశయాలు కనుగొనంగా క్లీన్ అండ్ గ్రీన్ రూపొందించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధపడాలన్నారు.ప్లాస్టిక్ భూముల కరగటానికి కనీసం వందేళ్లు పడుతుంది అలాంటి ప్లాస్టిక్ న విస్మరించినం దుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పవన్ కళ్యాణ్ గారికి ఎంతో ఇష్టమైన పచ్చదనాన్ని ఆక్సిజన్ అందించే మొక్కలను నాటించేందుకు సెప్టెం బర్ 2న శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆరోజు పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మరియు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు లు వీడియో ద్వారా సమీక్షిస్తారని ఆమె తెలిపారు. సామాజిక ప్రాంతా ల్లో స్వచ్ఛత-రోడ్ల ఇరువైపులా పచ్చదనం ఉట్టి పడేలా, ప్రజలు మెచ్చేలా అందరికీ నచ్చేలా పచ్చదనాన్ని పెంచేలా,కార్యక్రమం ఉండాలని అనురాధ సూచించారు.

# దుష్ట సంహారం కోసం శ్రీకృష్ణ అవతారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దుష్ట సంహారం కోసం ఆ శ్రీమన్నారాయణుడు అవతార పురుషుడని మానేపల్లి శైలజా కుమారి అన్నారు.శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నారాయణుని అవతారా ల్లో ముఖ్యమై నటువంటివి దశావతారాలు. ఆదశావతారాల్లో ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణ అవతారం కృష్ణ పరమాత్మ దేవకి- వసుదేవులకు అష్టమ సంతానంగా జన్మించాడన్నారు. జగద్గురు ప్రబోధించిన భగవద్గీతను ప్రసాదించాడని తెలి పారు. అటువంటి ఆ జగద్గురువు ఆ పరమాత్మ వ్యాపించినటువంటి ఆ శ్రీమన్నారాయణుడు శ్రీకృష్ణునిగా జన్మించిన రోజు శ్రీ కృష్ణాష్టమి అన్నారు. ఈ కృష్ణాష్టమి ని పురస్కరించుకొని భట్టిప్రోలు శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సాయంత్రం శ్రీ పద్మావతి శ్రీనివాసా భజన మం డలి భట్టిప్రోలు వారిచే భజన కార్యక్రమం జరి గింది ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ట్రస్టీ మానే పల్లి వెంకట శ్రీనివాస్-ధర్మపత్ని మానే పల్లి శైలజ కుమారి ఆధ్వర్యంలో నిర్వహిం చబడింది. భజన మండలి ఆర్గనైజర్‌లు తూ నుగుంట్ల చాముండేశ్వరి, కోట సంధ్యా రాణి సారధ్యంలో జరిగిన భజన కార్యక్ర మంలో తూను గుంట్ల కన్యాకు మారి, మాటూరు గృహలక్ష్మి,బుర్లె ధనలక్ష్మి,య కోదాదేవి, మానేపల్లి శశికళ, పాలకుర్తి నిర్మల పాల్గొన్నారు.


# నిర్విరామంగా 'డొక్కా సీతమ్మ' నిత్య అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న 'డొక్కా సీతమ్మ' అన్నదాన కేంద్రం నందు ఉచిత భోజన సదుపాయం 41వ రోజుకు చేరుకుంది. మంగళవారం నాడు చీదెళ్ల వెంకట సుబ్బారావు మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చీదెళ్ల శ్రీనివాసరావు, రంగారావు, చలువాది హనుమంతరావు పేదల ఆకలి తీర్చడానికి ఉచిత అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదగా పేదలకు, కూలీలకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా జడ బాల నాగేంద్ర ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తుమ్మలచెరువు ఖాసీం స్వామి దర్గాలో ప్రజాప్రతినిధులు

## మొక్కులు తీర్చుకున్న జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో గల రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన కాసిం స్వామి దర్గాలో మొక్కులను ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు చెల్లించారు. రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే ఖాసీం స్వామిని మళ్ళీ వచ్చి మొక్కును చెల్లిస్తామని ముక్కుకున్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, అద్దంకి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, కొండేపి ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయులు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమూల అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే యం.మాలకొండయ్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, యార్రగొండపాలెం ఇంచార్జీ ఏరిక్షన్ బాబు, ప్రకాశం జిల్లా నాయకులు దామచర్ల సత్య, ఖాసీం స్వామిని దర్శించి ప్రత్యేక ప్రార్ధన చేశారు అనంతరం స్వామి వారికీ టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ కుందురు కాశిరెడ్డి, మాజీ జడ్పిటీసి రావి బాషాపతి రెడ్డి, యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు గుర్రపూశాల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుచ్చనూతల గోపినాధ్ చౌదరి, మాజీ కోప్షన్ అఫ్రోజ్, తర్లుపాడు మండల టిడిపి నాయకులు నంబూల లక్ష్మయ్య, గౌతుకట్ల సుబ్బయ్య యాదవ్, కాళంగి శ్రీనివాసులు, ఎస్ఎమ్‌సి చైర్మన్ వెన్నా రాజరామ్ రెడ్డి, కుందురు చిన్న కాశిరెడ్డి, ఈర్ల వెంకటయ్య, వెన్న వెంకట్ రెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, కాశి మూలి, ఖాదర్ బాషా (ఖైరు), టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







## ఎస్పీ దామోదర్‌ని కలిసిన గొల్లపూడి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్‌ని ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు బెల్లంకొండ వారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహారావు, తాళ్లూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అన్వర్ బాషా మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ రవాణా చేస్తున్న 2 ఇసుక టిప్పర్లు పట్టివేత



మద్దిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మద్దిపాడు మండల కేంద్రం గుండా వెళుతున్న అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను మంగళవారం జాతీయ రహదారి ఫ్లైఓవర్ కింద స్థానిక ఎస్సై బి. శివరామయ్య రోజువారి తనిఖీల్లో భాగంగా పట్టుకోవడం జరిగింది. ఈ అక్రమ ఇసుక రవాణా తాళ్లూరు నుంచి ఒంగోలు వైపు వెళుతున్నట్లు పోలీస్ అధికారులు గుర్తించారు. దీనిపై మైనింగ్ అధికారులకు సమాచారం అందజేసి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. మండల పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. పట్టుకున్న టిప్పర్లపై కేసు నమోదు చేయనున్నట్లు సమాచారం.

# హెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకోండి








కొమరోలు, మేజర్‌న్యూస్: హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అని మంగళవారం తాటిచెర్ల మోటులో నిర్వహించిన హెల్మెట్ బైక్ ర్యాలీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక రూరల్ సీఐ రామకోటయ్య తెలియజేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక ఎస్పీ దామోదర ఆదేశాల మేరకు వాహన చోదకులు తప్పక హెల్మెట్ వాడాలన్న ఉద్దేశాన్ని తెలియజేయడం కోసం తాటిచెర్లమోటులో జాతీయ ప్రధాన రహదారి వెంట ప్రజలు పోలీస్ సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి, అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఎస్ఐ మధుసూదన రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ రామకోటయ్య మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లేనట్లయితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని, ప్రభుత్వ నిబంధన మేరకు పోలీస్ సిబ్బంది జరిమానాలు విధిస్తారని, జరిమానాల కంటే ముందు వాహన చోదకులను నమ్ముకున్న కుటుంబ సభ్యులు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే, హెల్మెట్ లేనట్లయితే తలకు బలమైన గాయాలు అయితే వెంటనే ప్రాణాలు కోల్పోవాల్సి ఉంటుందని, తద్వారా ఆ కుటుంబం అన్యాయం అయిపోతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### గిద్దలూరులో...

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ వారి ఆదేశాల మేరకు గిద్దలూరు అర్బన్ సర్కిల్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని కుమ్మరాం కట్ట సెంటర్ నుండి బైక్ ర్యాలీగా రాచర్ల గేటు సెంటర్ వరకు హెల్మెట్స్ ధరించి ర్యాలీగా వచ్చి వైయస్సార్ సెంటర్లో హెల్మెట్ గురించి అర్బన్ సీఐ సురేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2 వీలర్స్ వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ముండ్లమూరులో...

వాహన చోదకులకు హెల్మెట్ భద్రత అని, వాహన చోదకులు హెల్మెట్ దరిస్తే కొంత మేర ప్రమాదాలు నివారించవచ్చునని ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజు అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ ఆదేశాలు మేరకు ముండ్లమూరులో మంగళవారం ఎస్ఐ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ వాడటం వలన వాహన నియంత్రణను నిర్ధారిస్తుందని అన్నారు. హెల్మెట్ వాడక పోవటం వలన చాలా మంది యాక్సిడెంట్‌లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్‌లు తప్పనిసరిగా వాడి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. అనంతరం వాహన చోదకులకు అవగాహనా కల్పించారు.

### మద్దిపాడులో...



ద్విచక్ర వాహనాలపై ప్రయాణించు వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్దిపాడు ఎస్సై బి.శివరామయ్య తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల గురించి వాహన దారులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మంగళవారం నాడు తన పోలీస్ స్టేషన్ సిబ్బందితో హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుంచి జూనియర్ కళాశాల వద్దకు వెళ్ళింది. ఎస్సీ హాస్టల్ ఎదురుగా వాహన చోదకుల తోటి, విద్యార్థుల తోటి ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులనని ద్విచక్ర వాహనాలు తోలేవారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని ఆయన అన్నారు. ఎస్సైతో పాటు ఎఎస్సై రమేష్, స్టేషన్ రైటర్ ఉమా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### త్రిపురాంతకంలో ...

జిల్లా పోలీస్ ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు త్రిపురాంతకం ఎస్ఐ సిహెచ్ శివ బసవరాజ్ ఆధ్వర్యంలో పోలీసులకు హెల్మెట్లు ధరింపజేసి మోటార్ సైకిల్ పై త్రిపురాంతకంలోని ప్రధాన రహదారిలో గల హెచ్‌పి పెట్రోల్ వద్ద నుండి త్రిపురాంతకం ప్రధాన రహదారిలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు మోటార్ సైకిళ్లతో ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజలతో మమేకమై పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్సై శివ బసవరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విలువైన ప్రాణాలను రక్షించుకునేందుకు ప్రమాదాలు నివారించేందుకు మోటార్ సైకిల్ పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని ఎస్సై వాహనదారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి ప్రభుత్వ విధివిధానాలకు చట్టానికి తగిన విధంగా నడుచుకోవాలని ఏ సమస్య ఉన్న స్థానిక స్టేషన్కు వచ్చి తెలియజేయవచ్చునని ఆయన అన్నారు. ఎస్సై శివ బసవరాజు వెంట ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్స్ పోలీసులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సి.ఎస్.పురంలో ...



ద్విచక్రవాహనదారులు వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పని సరిగా ధరించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని యస్ఐ బి.ప్రేమ్ కుమార్ అన్నారు. మంగళవారం సి.ఎస్.పురం పట్టణంలోని బస్టాండు కూడలివద్ద హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యస్ఐ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకం వలన తనకుటుంబం సంతోషంగా ఉంటుందని అదేవిధంగా వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని హెల్మెట్ లేనిపక్షంలో డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసి వాహనం మీద కేసు నమోదు చేస్తామని జరిమానా విధిస్తామని కావున ద్విచక్రవాహనదారులు ఉన్నతాధికారుల అదేశాలు పాటించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ప్రతిఒక్కరి భాద్యత అనితెలిపారు. అనంతరం హెల్మెట్లు ధరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. యస్ఐ ప్రేమ్ కుమార్, పోలీసు సిబ్బంది, వాహనదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముద్దాయిలు అరెస్ట్

## - రూ.11 లక్షల విలువైన 21 కేజీల గంజాయి పట్టివేత - విలేకరుల సమావేశంలో పోలీసులు వెల్లడి

టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సింగరాయకొండ సిఐ సిహెచ్ రత్తయ్య, టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న గంజాయి ముద్దాయిలను అరెస్టు చేసినట్లు పోలీసులు విలేకరులకు తెలిపారు. టంగుటూరు పోలీస్ స్టేషన్లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో సింగరాయకొండ సిఐ సిహెచ్ హాజరత్తయ్య మాట్లాడుతూ మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు, ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలోతాను, టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలోనే పోలీసు సిబ్బంది టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయములో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఆటో నెంబర్ కేఏ 45 ఏ3514, ఆటో నెంబర్ కేఏ 41 డి5335 నెంబర్ గల ఆటోలలో రూ. 11,05,000 విలువ గల గంజాయిను బెంగళూరుకు చెందిన నాగరాజు కునిల్ రంగప్ప,అనకాపల్లి జిల్లాకు చెందిన గొర్లిగంగు నాయుడు, మైసూరు జిల్లాకు చెందిన మంచి నల్లి రివనా రవికుమార్ అనువార నన్ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముద్దాయి గొర్లి గంగు నాయుడు గంజాయి అక్రమ రవాణాకు అలవాటు పడి గంజాయిని ఒడిస్సాలోని గుర్తు తెలియని వ్యక్తులు వద్దనుండి గంజాయిని కొనుగోలు చేసి ట్రాన్స్పోర్ట్ ఆటోలు ద్వారా బెంగళూరులోని చెంచు నారాయణ రెడ్డికి అమ్ముకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బెంగుళూరు కు చెందిన నాగరాజు కునిగల్ రంగప్ప, మైసూరుకు చెందిన




మంచి నల్లి రివిన రవికుమార్ ఇరువురికి చెందిన రెండు ఆటోలలో, 21 కిలోల గంజాయి బెంగళూరుకు తరలిస్తుండగా టోల్ ప్లాజా వద్ద తనిఖీల్లో పట్టుబడినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని చాకచాకంగా పట్టుకున్న సింగరాయకొండ సిఐ హాజరాత్తయ్యను, టంగుటూరి ఎస్సై వి.నాగమల్లేశ్వరరావును, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్‌పిఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. పట్టుకున్న ముద్దాయిలను కోర్టుకు హాజరపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## హెల్మెట్ వాడకంపై అవగాహన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడంతోనే ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని రైటర్ అచ్చిరెడ్డి తెలిపారు. మంగళవారం వెలిగండ్లలో సీఐ భీమా నాయక్ ఆదేశాలతో హెల్మెట్ వాడకంపై స్థానిక బస్టాండ్ ఆవరణంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అచ్చిరెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఒక రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. హెల్మెట్ వాడకం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు పోయే అవకాశాలు తక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్కెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శీను, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళా డిగ్రీ కళాశాలలో 'మహిళ సమానత్వ దినోత్సవం'

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ అటానమస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళ సమానత్వ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ భారత దేశంలో లింగ సమానత్వాన్ని ఏ విధంగా ప్రోత్సహించారు ముఖ్యంగా విద్యా, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో బేటి బచావో బేటి పడావో వంటి ప్రభుత్వ కార్యక్రమాల గురించి విద్యార్థినులకు వివరించారు. లాయర్ పంగులూరు గోవిందయ్య, మహిళలు హక్కుల గురించి విద్యార్థినిలకు వివరించారు. మహిళా సాధికారత విభాగాన్ని నడిపించే అధ్యాపకులు ఇందిరా, సుష్మ మహిళల సమానత్వ ఉద్యమం ఏ విధంగా ఆవిర్భవించిందో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం అమ్మకాలు : మహిళ అరెస్ట్

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల బాలాజీ నగర్‌లో ఒక మహిళ అక్రమ మద్యం అమ్ముతున్నట్టుగా తెలుసుకున్న ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు సిబ్బందితో వెళ్లి సోదా చేయగా 45 మద్యం బాటిల్లు బయటపడ్డాయి. మద్యం నిలువ చేసి అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఆ దర్యాప్తులో తెలిసింది. బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమ మద్యం నిల్వచేసి అమ్మకం జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నపునాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మల్ శాంతి హృదయురాలు, నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న మదర్ థెరిసా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్ బాషా, పలువురు మాట్లాడుతూ అనాధాలను అభాగ్యులను అక్కున చేర్చుకుని సేవలు చేయడమే లక్ష్యంగా మదర్ థెరిస్సా గొప్ప మానవతామూర్తి అని కొనియాడారు. అదేవిధంగా అనాధాలకు చేయూత నివ్వాలని కలకత్తా నగరంలో నిర్మల్ హృదయ సొసైటీ స్థాపించి వేలాదిమందికి ఆశ్రయం కల్పించి సేవలు అందించిన సేవామూర్తి మదర్ థెరిస్సా అని ఆమె చేసిన సేవలను గుర్తించి అంతర్జాతీయ నోబెల్ శాంతి బహుమతి అదేవిధంగా భారతప్రభుత్వం భారతరత్న అందించారని ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరు సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు భోజనం చేస్తున్న నిర్వాహకురాలు కె.కోనమ్మ, పాఠశాల పారిశుద్ధ్య కార్మికురాలు డి.లక్ష్మమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామపంచాయతీ మాజీసర్పంచ్, మండల టిడిపి నాయకులు సారె వెంకటసుబ్బయ్య సోదరుడు సారెరమణయ్య, వెంకటలక్ష్మమ్మ దంపతుల కుమార్తె సారె అశ్విని వివాహ వేడుకల్లో మండల తెలుగుదేశం నాయకులు పలువురు పాల్గొని పెండ్లికుమార్తె అశ్వినిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు యన్.సి.మాలకొండయ్య, సారె వెంకటసుబ్బయ్య, మండల టీడీపీ నాయకులు బొబ్బూరి రమేష్, దొర తిరపతయ్య, ఏ.రామకృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి, నల్లి నరేష్, జమకాల బ్రదర్స్, చావా చంద్రశేఖర్, కె.ప్రసాద్, దొర రంగస్వామి, నారాయణ, రాజు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి



పొదిలి,మేజర్‌న్యూస్: వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సిఐ టి వెంకటేశ్వర్లు,ఎస్ఐ వి వేమనలు అన్నారు.మంగ్లవారం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు దర్శి డిఎస్పి బి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో సిఐ టి వెంకటేశ్వర్లు,ఎస్ఐ వేయనలు తమ సిబ్బందితో హెల్మెట్ ఆవశ్యకతపై పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ స్థానిక పోలీసుస్టేషన్ వద్ద నుండి పెద్దబస్టాండ్, చిన్నబస్టాండ్, విశ్వనాథపురం మీదుగా మార్కాపురం అడ్డరోడ్డు వరకు సాగింది.అనంతరం సిఐ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాల్లో 95 శాతం మంది తలకు గాయాలై మృత్యు వాత పడుతున్నారన్నారు.ప్రతి ఒక్కరు ప్రాణాలకు విలువనిచ్చి తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు.లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ప్రవీణ్, పోలీసు సిబ్బంది,యువకులు పాల్గొన్నారు.




## ఎస్ఐ వేమనను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి ఎస్ఐగా నూతన బాధ్యతలు చేపట్టిన వి వేమనను మంగ్లవారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా ఎస్ఐ వేమనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్ఐ వేమనను కలిసిన వారిలో మాజీ ఎంపిటిసి డాక్టర్ ఇమాంసాహెబ్,షేక్ మస్తాన్‌వలి,సీనియర్ నాయకులు షేక్ ఖాశిం,ముల్లా షబ్బీర్,రఫి,రహెమాన్ తదితరులు ఉన్నారు.



## పామూరు సీఐ రామ్‌నాయక్‌ని సన్మానించిన ముత్తిరెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ల పామూరు సిఐ రామ్ నాయక్‌ను వెలిగండ్ల మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం కలిసి ఘనంగా శాలువతో సన్మానించారు. మండలంలో శాంతిభద్రతలు కాపాడాలని ఆయన అన్నారు. ఆయన వెంట మండల టిడిపి రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, శ్రీనివాసులు, వెలిగండ్ల పంచాయితీ తెలుగుదేశం నాయకులు చిట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి బుచ్చిబాబు మృత దేహం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముండ్లమూరుకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ దొడ్డాల బుచ్చిబాబు. ఈ 18న కాలిపోర్నియలో మృతి చెందాడు. ఈత కొడుతుండగా శ్వాస ఆడకపోవటంతో అతనిని హాస్పిటల్‌కు తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఆయన మృతదేహని స్వగ్రామం తీసుకువచ్చేందుకు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కేంద్ర మంత్రులు రామ్ మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాల వీరంజనేయ స్వామి, తానా సభ్యులతో మాట్లాడారు. మంగళవారం రాత్రి మృత దేహాన్ని బంధువులు ముండ్లమూరుకు తీసుకువచ్చారు.

# 943 పొగాకు బేళ్లు కొనుగోలు


కొండెపి, మేజర్‌న్యూస్: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర కేజీ రూ.311.69లు పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. చిన్నవెంకన్న పాలెం, వెన్నూరు గ్రామాలకు చెందిన రైతులు వేలానికి 1006 బేళ్లను తీసుకొని వచ్చారు. 943 బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 63 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.358లు, కనిష్ఠ ధర 195, సరాసరి ధర రూ.311.69లు గురువారం నిర్వహించిన వేలంలో 14 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. మంగళవారంతో 9వ రౌండ్ పొగాకు వేలం ముగిసిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు.



# దైవ సేవకులకు బహుమతులు అందజేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గిద్దలూరు, రాచర్ల గేటు దగ్గర కల్వరి మౌంట్ చర్చి నందు దైవ సేవకుల సదస్సు పాస్టర్ తప్పెట ఇమ్మానుయేలు అధ్యక్షతన ఘనంగా జరిగినది. ఈ సదస్సునకు ముఖ్య ప్రసంగీకులు నేషనల్ ఇండిపెండెంట్ బిషప్స్ కౌన్సిల్ అధినేత బిషప్ రెవ.డాక్టర్ మార్టిన్ కాట్రగడ్డ హాజరైనారు. ఆయన మాట్లాడుతూ దైవసేవకులందరూ కుల మతాలకు సంబంధం లేకుండ ప్రేమను చూపుతూ సమాజములో జీవించాలని, నీతిని అనుసరించి నడుచుకొను వారిని దేవుడు కొరుకుంటాడు అని తెలియజేశారు. అనంతరం వంద మంది దైవసేవకులకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ సభకు పాస్టర్ రాజు, పూసలపాటి విజయ్ కుమార్, దుగ్గెపోగు అబ్రహాము, నగిరికంటి కాశీ, బ్రదర్ జగన్ పాల్, పాస్టర్స్, బిషప్స్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్వామి సన్నిధికి వాటర్ ఫ్రిజ్ బహుకరణ



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కుమారుడు ఆకుపాటి నోహిత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నోహిత్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేయించి కొమ్మినేని వంశస్తులైన ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు సమక్షంలో వాటర్ ఫ్రిజ్ సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని ఆది నారాయణ, వెంకట్రావులు దాతలు ఆకుపాటి వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు జిల్లాలోని ఏఎస్ పేట దర్గాలో కందూర్ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి కేక్ కటింగ్ చేశారు. జన్మదిన వేడుకలలో ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులు, ఆకుపాటి మిత్ర బృందం పాల్గొన్నారు.

# ఎం.రాంభూపాల్ రెడ్డికి ప్రశంసా పత్రం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సొసైటీ జిల్లా కార్యాలయంలో పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఎటువంటి పారితోషకము తీసుకోకుండా నిరంతరం స్వచ్ఛం దంగా కృషి చేస్తున్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎం.రాంభూపాల్ రెడ్డికి ప్రశంసా పత్రాన్ని జిల్లా కోఆర్డినేటర్ జయ అందచేశారు.

# బిజెపి సభ్యత్వ నమోదుపై అవగాహన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ రెండవ తేదీన ప్రారంభం అవ్వనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు పివి శివా రెడ్డి ఆదేశాల మేరకు విజయవంతం చేయాలి అని, అంతే కాకుండా జిల్లాలో సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు కావాలని అందుకు వివిధ హోదాలలో ఉన్న నాయకులు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, ఒబిసి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రం, గిద్దలూరు పట్టణ బిజెవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, సున్న గురు భాస్కర్, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు ఏంవి రమణ పాల్గొనడం జరిగింది.



# హెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకోండి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు స్థానిక ఏఎస్ఐ జి.మోహన్ రావు ఆధ్వర్యంలో తూర్పు గంగవరం గ్రామం నందు హెల్మెట్స్ గురించి అవగాహన కార్యక్రమం, బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. టూ వీలర్స్ వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆదిరెడ్డి, మాలకొండయ్య, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ స్టేషన్‌ను సీఐ ఆకస్మిక తనిఖీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం పామూరు సిఐ రామ్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పనితీరును బాగుందని పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని మండలంలో శాంతిభద్ర బాగున్నాయని వారన్నారు. పోలీస్ స్టేషన్లో పాత ఫైల్స్‌ను తనిఖీ చేశారు. జిల్లాలో ఇలాంటి పోలీస్ స్టేషన్ విశాలమైనదిగా ఉన్నదని ఆహ్లాద వాతావరణంలో నిర్మించిన పోలీస్ స్టేషన్ బాగుందని ఆయన మెచ్చుకున్నారు. మండలంలో శాంతిభద్రతల గురించి అక్కడ ఉన్న హెడ్ కానిస్టేబుల్ అచ్చిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పలువురు టిడిపి నాయకులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ముగ్గురు కానిస్టేబుల్స్ వి.ఆర్.కు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కానిస్టేబుల్స్‌ను వి.ఆర్.కు రిపోర్టు చేయాలని జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలు జారీ చేశారు. వి.ఆర్.కు వెళ్లిన వారిలో హెడ్ కానిస్టేబుల్ వెంగళ్‌రెడ్డి, కానిస్టేబుల్ కొండలు, నారాయణ రెడ్డిలను అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ క్రింద తక్షణమే హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఎస్పీ దామోదర్ ఆదేశాలు జారీ చేశారు. చీమకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురు కానిస్టేబుల్స్ వి.ఆర్.కు పంపటంపై పోలీస్ వర్గాలల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ వ్యవహారశైలితో ఒకరిని, ఐడి పార్టీ కానిస్టేబుళ్లుగా ఉండే విషయంలో పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే విషయంలో మరో ఇద్దరిపై ఇంటిలిజెన్స్ స్పెషల్ బ్రాంచ్ నివేదికల ఆధారంగా చీమకుర్తి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంగళ్ రెడ్డి, కానిస్టేబుల్ కొండలు, నారాయణ రెడ్డిలను విఆర్‌కు పంపారు.

# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో కృష్ణాష్టమిలో భాగంగా వైభవంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగినవి. సంతనూతలపాడు యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి కల్యాణ మహోత్సవాలను అట్టహాసంగా నిర్వహించారు. వేద పండితులు గూడ సాయిరాం తదితర పండితుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టిగొట్టే వేడుకలు నిర్వహించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వహించారు. సంతనూతలపాడులో శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం వేడుకలు ఒక పండగ వాతావరణంలో జరిగినవి. ఈ వేడుకలకు విచ్చేసిన చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి. శ్రీనివాసరావు, రిటైర్డ్ ఎమ్మార్వో అంకమ్మరావు రెవెన్యూ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ పి.ఉపేంద్ర, వీఆర్వోలు ఎం.శ్రీనివాసులు, కే.రవికుమార్, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, పారిశ్రామిక వేత్త గోళ్ల వెంకటేశ్వర్లు, యాదవ సంఘం నాయకులు రావులపల్లి వెంకట సురేష్ బాబులను కళ్యాణ మహోత్సవ వేడుకల బృందం శాలువలతో సత్కరించారు. శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవ వేడుకలకు మహిళల అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ వేడుకలను సంతనూతలపాడు యాదవ్ సంఘం పర్యవేక్షించారు.

# శ్రీసాయి స్కూల్లో 'నిధి ఆప్‌కే నిఖిత్'పై అవగాహన






ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని శ్రీసాయి స్కూల్ నందు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ 'నిధి ఆప్‌కే నిఖిత్' ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం రీజనల్ పిఎఫ్ కమీషనర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు యాజమాన్యం, పెన్షనర్స్‌కు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. యంయన్‌వివి సత్యనారాయణ, జిల్లా నోడల్ ఆఫీసర్ 'నిధి ఆప్‌కే నిఖిత్' వారు భవిష్య నిధి సంస్థలో జరుగుచున్న నూతన విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యాజమాన్యం, కార్మికులకు, పెన్షనర్స్‌కు సంబంధించిన వివిధ సమస్యలకు పరిష్కార మార్గాల గురించి వివరించారు. జిల్లాల్లో ప్రతి నెలా 'నిధి ఆప్‌కే నిఖిత్' జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో శ్రీసాయి స్కూల్ హెచ్ఆర్ పి.మల్లిఖార్జున రావు, రామారావు, శంకర్ నారాయణ, జిల్లా కార్యాలయం ఒంగోలు ఉద్యోగులు, స్కూల్ ఉద్యోగులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# పేస్‌లో 'ఇండస్ట్రియల్ సేఫ్టీ, కెరీర్ గైడెన్స్‌పై గెస్ట్ లెక్చర్'



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో ట్రిపుల్ ఈ చదువుతున్న విద్యార్థులకు 'ఇండస్ట్రియల్ సేఫ్టీ, కెరీర్ గైడెన్స్'పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పేస్ కళాశాల పూర్వపు విద్యార్థి యన్.నరసింహారావు, సీనియర్ ఇంజనీర్, రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ విజయ వాడ హాజరయ్యారు. ఆయన తన ప్రసంగంలో మాట్లాడుతూ పరిశ్రమలలో పాటించవల్సిన జాగ్రత్తలు, ఉద్యోగ అవకాశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అపారమని దానికి తగిన విధంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జెవికె మూర్తి మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేసేటప్పుడు జాగ్రత్తలు చాలా అవసరమని వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఈ విభాగాధిపతి బి.నాగరాజు, కోఆర్డినేటర్ కెవి నారాయణ, కోకన్వీనర్ బి.వెంకటేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్పీ దామోదర్ వినూత్న పంథా...



- ట్రాఫిక్ రూల్స్‌పై సినీ నటుడు రఘు బాబు ద్వారా ప్రజల్లో అవగాహన
- హెల్మెట్ ధరించి ఒంగోలులో పోలీసులు భారీ బైక్ ర్యాలీ
- వాహనదారులకు, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన
- ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్
- రోడ్డు నిబంధనలను పాటించండి... ప్రాణాలను కాపాడుకోండి
- సినీ నటుడు రఘు బాబు










ఒంగోలు, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై జనాల్లో అవగాహన పెంచడానికి వినూత్న శైలిలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ముందుకు వెళుతున్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన తెలుగు సినీ నటుడు రఘు బాబు, పోలీస్ అధికారులు హెల్మెట్లు ధరించి బైక్‌పై జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కర్నూల్ రోడ్ జంక్షన్, ఆర్.టి.సి బస్టాండ్, అద్దంకి బస్టాండ్, కొత్తపట్నం బస్టాండ్, నెల్లూరు బస్టాండ్ మీదగా మినీ స్టేడియంకు చేరుకొని అక్కడ ఉన్న విద్యార్థులకు హెల్మెట్ ధారణ విశిష్టత, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు మరియు రోడ్డు సేఫ్టీ ప్రమాణాలు పాటించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుట వలన రోడ్డు ప్రమాదాలు సంభవిం చినప్పుడు ఎక్కువ శాతం తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, దాని వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ విషయాన్ని గుర్తించి తప్ప కుండా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించి, ప్రాణాలను రక్షించుకో వాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు, మానసిక ఒత్తిడి, సమస్యలు వలన కొందరు, విద్యార్థులు కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడం మొదలు పెట్టి తుదకు వాటికి బానిసలై నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డుల్లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యో గాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. రఘు బాబు మాట్లాడుతూ ప్రా ణం ఎంతో విలువైందని, మన మీద కుటుంబం ఆధా రపడి ఉంటుందని దృష్టిలో ఉంచుకొని హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా, మద్యం సేవించి, నిర్లక్ష్యంగా వాహ నాలు నడపరాదని పేర్కొన్నారు. బాధ్యతా రాహిత్యంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదుకు తెచ్చుకోవద్దని సూచించారు. విద్యా ర్థులు, యువత మాదకద్రవ్యాలు మీదరి చేరకుండా స్మార్ట్‌గా వ్యవరించాలని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించు కోవాలని సూచించారు. అంతకు ముందు రఘు బాబు ఆర్‌టిసి బస్టాండ్ సిగ్నల్ సెంటర్ వద్ద వాహనదారులకు, ప్రజల కు రోడ్డు భద్రత గురించి ట్రాఫిక్ రూల్స్ గురించి అవగా హన కల్పించారు. వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అప్ర మత్తంగా వ్యవహరిస్తూ డ్రైవింగ్ చేస్తే చాలా ప్రమాదాలు జరగవని సూచించారు. అనంతరం ఒంగోలు టౌన్ పరిధిలో ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చే సైలెన్స ర్లతో ప్రజలకు, తోటి వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యానికి కారణమవుతున్న మాడిఫైడ్ సైలెన్సర్ లను రోడ్ రోలర్ తో ధ్వంసం చేశారు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించి వాహన తయారీదారులు ఇచ్చిన సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దాన్నిచ్చే సైలన్సర్లతో ప్రయాణిస్తే ఉపేక్షించమన్నారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగే శ్వర రావు, ఏఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివా సరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘ వేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగో లు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివా సరావు, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమే ష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఒంగోలు టౌన్ ఎస్సై లు, సిబ్బంది, నాగార్జున, హర్షిణి డిగ్రీ కాలేజీలు, పేస్, క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీ కాలేజీ పాల్గొన్నారు.

## డేవిడ్ రాజ్‌కు అంతిమ వీడ్కోలు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మాజీశాసన సభ్యులు పాలపర్తి డేవిడ్ రాజ్ కు తన స్వగ్రామమైన నాగులుప్పలపాడు మండలంలోని మట్టిగుంట గ్రామంలో మంగళవారం అంతిమ వీడ్కోలు పలికారు ఆయన టిడిపి తోనే రాజకీయ ప్రస్థానం ప్రారంబించి తొలి నాగులుప్పలపాడు మండల ఎంపిపి గాను ఆతదపరి జడ్ పి చైర్మన్ గాను సంతనూతలపాడు శాసన సభ్యులు గాను పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూట్టారు ఆతరువాత 2014ముందు వైసిపి లో చేరి 2014లో వైసిపి నుండి ఎర్రగొండపాలెం శాసన సభ్యులు గా ఎదిగారు ఏ పార్టిలో ఉన్న అందరి ఆదరాభి మానాలు పొందారు ఈసందర్భంగా పలువురు నాయకులు మట్టిగుంటలో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తమసానుభూతి తెలిపారు నివాళలర్పించిన వారిలో ఎంఎల్‌సి థొక్కా మాణిక్యవరప్రసాదు, మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, ఎంఆర్‌పి ఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మందా కృష్ణ మాదిగ, కొమ్మూరి కనకారావు, సిపియం మండలకార్యదర్శి టి. శ్రీకాంత్, కాకాని సుబ్బారావు, యు వెంకటేశ్వర్లు, ఎన్. రామారావు, వివిద గ్రామాల పాస్టర్లు కుటుంబ సభ్యులు వివిదపార్టీల రాజకీయ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి బదిలీపై వెళ్తున్న చివరి రోజు మంగళవారం కూడా పొదిలి వీధుల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు. ఆయన విధి నిర్వహణ గురించి ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేశారు. ఇప్పుడిప్పుడే పొదిలి డ్రైనేజీ వ్యవస్థ గాడిన పడుతున్న తరుణంలో బదిలీ కావడం పట్ల పొదిలి నగర పంచాయతీ ప్రజలకు చేదు వార్త అనే చెప్పాలి.సార్వత్రిక ఎన్నికల ముందు బదిలీపై పొదిలికి వచ్చిన కమిషనర్ మొదటి రోజు నుండి వీధుల్లో తానే స్వయంగా చీపురు పట్టి అందరిని ఆశ్చర్యపరిచారు. మీలాంటి అధికారులుంటే మా ఊరు ఎప్పుడో బాగుపడేదంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నేటి వరకు కూడ సార్ ప్రాంతాల్లో ఈ సమస్య ఉంది అంటే వెంటనే పరిష్కరించి అందరి మన్ననలు పొందారు. నగర పంచాయతీ కార్మికులను కూడ తన సొంత వారిలాగా చూసుకుంటూ ఆపద సమయంలో వారికి కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అండగా ఉన్నారు. కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి సేవలు అభినందనీయమని ప్రజలు అభినందనలు తెలియజేశారు.మరి కొత్తగా వచ్చే కమిషనర్ ఏ విధంగా పని చేస్తారో వేచి చూస్తున్న ప్రజలు. మనం చేసే పని ఏదైనా దానికి న్యాయం చేయకపోతే వ్యర్థమేనని సిద్ధాంతాన్ని నమ్మి విధులు పట్ల అంకిత భావంతో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పనిచేశారన్నారు.

## 30 సంవత్సరాల ఉద్యమ పలితంగా పలించిన ఎస్సీ వర్గీకరణ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మాదిగల ఆత్మగౌ రవం కోసం 30సంవత్సరాల పాటు ఎస్‌సి వర్గీకరణ కోరుతూ సాగించిన ఉద్యమ పలితంగా మూడవసారి ఆగష్టులో సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్‌సి వర్గీకరణ ప్రకటించడం జరిగిందని ఎం ఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగ పేర్కొన్నారు మంగళవారం డేవిడ్ రాజ్ అంత్యక్రియల్లో పాల్గొని మండలంలోని ఉప్పు గుండూరలో మాదిగలతో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా మందా కృష్ణ మాట్లాడుతూ 30సంవ త్సరాల పాటు ఎన్నో ఒడిదుడకులు దాడులు ఎదుర్కొని ఉద్యమం కొనసాగించడం జరిగిందన్నారు. అప్పట్లో మాదిగలు రాజకీయంగాను అధాకారపరంగా ఎవరు లేరన్నారు. ఆతదుపరి టిడిపి నుండి డేవిడ్ రాజ్ కాంగ్రెస్ నండి చింతపల్లి పౌల్ ఉద్యమానికి జాతిగౌర వానికి సహకారం అందించారన్నారు. 30 ఏళ్ళ పోరాటం లో మూడు సార్లు విజయం సాదించామన్నారు. తొలుత 97లో ఎస్ సి వర్గీకరణ జరిగిందన్నారు. దాన్ని రాజకీయ స్వార్ధపరులు రద్దుచేయించడం జరిగిందన్నారు. తిరిగి ఈద్యమం ఊపుఅందుకొని 2004లో విజయం సాదిం చామన్నారు. దాన్ని మరల రద్దు చేసారన్నారు. తిరిగి ప్రస్తుతం ఎస్ సి వర్గీకరణ న్యాయమేనని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఈవర్గీకరణ దళితవ ర్గాల్లో అనేక కులాల్లో మద్దతూ తెలుపుచుండగా కేవలం కొద్దిమ ంది మాత్రమే తమస్వార్ధ ప్రయోజనాల కోసం వ్యతిరే కిస్తున్నారు ఈ వర్గీకరణ 100 సంవత్సరాల పాటు కొనసాగే విదంగా మాదిగ సోదరుల అందరు ఐక్యంగా ఉండి కాపాడుకోవాలన్నారు. 30సంవత్సరాల క్రితమే మాదిగల ఆత్మగౌరవం నిలవాలని చెప్పులు కుట్టిన చేతులే చరిత్ర తిరగ వ్రాస్తాయని నినాదంతో ఉద్యమం సాగించామని ఆపలితమే ఈవిజయం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ అద్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ, మాదిగల ఉద్యోగసమైఖ్య జాతీయ అద్యక్షులు చిరువూరి శ్రీనివాస్ మాదిగ, బిక్షాల్ మాదిగ, అలపాటి కరు ణమాదిగ, జ్యోతిమాదిగ, పాలడగు రమేష్, తదితరుల పాల్గొన్నారు.

## పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయి. పాత పెన్షన్ స్కీమ్ స్థానే యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకురావటం, పాత పెన్షన్ స్కీమ్ స్థానే రాష్ట్ర ప్రభుత్వం జి.పీ.ఎస్ తీసుకురావడం ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించి, ఉద్యోగులను మోసగించ డానికేనని అఖిల భారత విద్యా సంఘాల సమాఖ్య(ఐఫియా) కౌన్సిలర్ పి.వి.సుబ్బారావు, ఎపి టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.వి.జి. కీర్తి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, ఎ.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.వెంకటరావు, గౌరవ అధ్యక్షులు ఎ.అమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాత పెన్షన్ స్కీ మ్ తప్ప మరే ఇతర పెన్షన్ స్కీమ్‌ను ఒప్పు కునే ది లేదని ఘంటాపదంగా తెలిపారు. పాత పెన్షన్ స్కీమ్ ను కొనసాగించక పోతే గతంలో లాగా దేశవ్యా ప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.





## సీఐ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన టి వెంకటేశ్వర్లును మంగ్లవారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా సిఐ వెంకటేశ్వర్లుకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.సిఐ వెంకటేశ్వర్లును కలిసిన వారిలో మార్కాపురం నియోజకవర్గ ఉపాధ్యక్షులు మద్దిరాల నరసారెడ్డి,ఏటి కొండలు,యన్నం ఏడుకొండలు,పొదిలి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఏలూరి సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: వైకాపా జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు మంగ్లవారం ఘనంగా నిర్వహించారు.ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ యాదవ్,ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, వెంకట్రావ్, వెంకటేశ్వర్లు, నరసింహ, శ్రీనాధ్ తదితరుల సమక్షంలో లూరి సంజీవరెడ్డి తన పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆశీర్వదించారు.



## కమీషనర్ చంద్రశేఖరరెడ్డిని ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలి

### – శానిటరీ ఇనిస్పెక్టర్ మారుతీరావు

పొదిలి,మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమీషనర్ చంద్రశేఖరరెడ్డిని ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలని శానిటరీ ఇనిస్పెక్టర్ మారుతీరావు అన్నారు.మంగ్లవారం స్థానిక చిన్నబస్టాండ్ సెంటర్‌లోని పాత పంచాయతీ కార్యాలయంలో కమీషనర్ చంద్రశేఖరరెడ్డి విడ్కోలు సభ నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే చంద్రశేఖరరెడ్డి ప్రజల మన్ననలు పొందారన్నారు.విధినిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అనతి కాలంలోనే నగర పంచాయతీ రూపు రేఖలు మార్చారని కొనియాడారు.బదిలీపై వెళుతున్న కమీషనర్ చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ నగర పంచాయతీ ప్రజలు తనకు అందించిన ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనన్నారు.నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు తనకు పూర్తిగా సహకరించారన్నారు.తనపై ప్రేమ ఆప్యాతలు చూపించిన నగర పంచాయతీ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కమీషనర్‌కు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఇ భూపాల్‌రెడ్డి,సురేంద్ర,మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి,కార్యాలయ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సమాజాన్ని మేల్కొల్పే మరిన్ని గీతాలు రావాలి

### రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు

### వైద్యాలయమా మగ మృగాలమయమ గీతం రిమ్స్ మెడికల్ కళాశాలలో ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థినిలు జరుగుతున్న పరిణామాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు అన్నారు. ఇటీవల కలకత్తాలో జరిగిన యువ వైద్యురాలుపై జరిగిన అత్యాచారం హత్యపై ప్రముఖ రచయిత్రి నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయిరచించిన గీతాన్ని ప్రజా గాయకుడు నూక తోటి శరత్ బాబు పాడిన వైద్యాలయమా మగ మృగాలమయమ దృశ్య గీతాన్ని ఒంగోలు మెడికల్ కళాశాల లెక్చర్ గ్యాలరీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ తిరుమలరావు సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థిని లు విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతంజరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని, విద్యార్థులు విద్యార్థినిల పట్ల సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు మధ్యానికి దూరంగా ఉండాలని వాటి వల్ల సగం అనర్ధాలు. గతం కంటే ఇప్పుడు స్వేచ్ఛ స్వతంత్రాలు ఎక్కువయ్యాయని, స్వేచ్ఛకు హద్దులుదాటితే వాటి పరిణామాలు దారుణంగా ఉంటాయని చెప్పారు. ఫ్రెండ్స్ మెడికల్ కళాశాలలో విద్యార్థుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలనిఅన్నారు. సమాజాన్ని మేల్కొల్పే మరిన్ని గీతాలు రూపొందించాలని వారు కోరారు. సంగీత దర్శకత్వం వహించిన వెస్లీ ఎడిటర్ షాన్ ఆయన అభినందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిడాక్టర్ జాలాది మణిబాబు, నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ, ఎడిటర్ షాన్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెటే వాహన చోదకునికి శ్రీరామ రక్ష

### డిఎస్పి లక్ష్మి నారాయణ





దర్శి, మేజర్‌న్యూస్: వాహన చోదకులు హెల్మెట్ వాడటం వలన ప్రమాదాలు భారీ నుండి బయట పడవచ్చునని, హెల్మెటే వాహన చోదకునికి శ్రీరామ రక్ష అని దర్శి డిఎస్పి లక్ష్మి నారాయణ అన్నారు. దర్శిలో డీఎస్పీ ఆద్వర్యంలో ప్రజలకి అవగాహన కల్పించేందుకు హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపుడుకోండి అని బైక్ ర్యాల్ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీఆర్. దామోదర్ ఆదేశాల మేరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ వాడటం వలన దుమ్ము, దూళి పడకుండా ఉంటుందని, వేడి, చలి గాలులు నుండి రక్షణ కల్పిస్తుందని అన్నారు. సిఐ రామారావు మాట్లాడుతూ హెల్మెట్ వాడటం వలన కొంత మేర ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. కొంతమంది హెల్మెట్ వాడటం వలన జుట్టు రాలుతుందని అపోహలు ఉన్నాయని, అన్నింటికంటే ప్రాణం విలువ అయ్యిందని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ వాడే తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఉచితంగా వాహన చోదకులకు హెల్మెట్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మురళీ, లయన్స్ క్లబ్ సభ్యులు, ద్విచక వాహన చోదకులు పాల్గొన్నారు.

## పంచాయతీ గల్లి ఆక్రమణ

### ... పంచాయతీ సిబ్బంది పై దౌర్జన్యం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం పంచాయితీ కార్యాలయంలో విన్నకోట మస్తాన్ రావు ఇంటి ముందు రెండు పంచాయితీ గల్లీల మద్య మలుపు ఖాళీ స్థలంను స్థానికులైన విన్నకోట భూలక్ష్మి, చుండూరి శంకర్, శీలం రాధ ఆక్రమించి, మండపం పేరుతో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై ఆదివారం స్థానికులు పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేయడంతో అనుమతులు లేవని, పండుగల సమయంలో తాత్కాలికంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనుమతి పొంది, వేడుకలు నిర్వహించుకోవాలని, అక్రమ నిర్మాణం చేయవద్దని చెప్పడం జరిగింది. ప్రస్తుతం పంచాయితీ కార్యదర్శులు బదిలీలవ్యవహారంలో నిమగ్నమై వున్న సమయంలో, ఆర్.సి.సి. పిల్లర్స్‌తో పక్కా నిర్మాణం చేపట్టారు. నిలదీసిన స్థానికులను అసభ్యకరంగా దూషిస్తూ మా వెనుక ఎంఎల్ఏ కొండయ్య వున్నాడని, మీకు దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరిస్తున్నట్టు స్థానికులు వాపోయారు. ప్రస్తుతం నిర్మాణం చేస్తున్నచోట పంచాయితీ వారు ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయి కూడా వున్నదని స్థానిక కుటుంబాలు పంచాయితీ మంచినీటి సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని, ఈ నిర్మాణం వలన మంచినీటి కుళాయి వద్ద, రెండు పంచాయితీ గల్లీలు ఇరుకుగా మారి కనీసం పంచాయితీ పారిశుధ్యం పనులకు వియోగించే ట్రాక్టర్ లాంటి వాహనాలు వీధిలోకి రావడానికి అడ్డంకులుగా మారే సమస్య వున్నదని అన్నారు.ఈ విషయాన్ని స్థానికులు ఆన్లైన్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. అయితే మంగళవారం రోజు సాయంత్రం మంచినీళ్లు కొళాయినీ సైతం ధ్వంసం చేసి నిర్మాణ పనులను కొనసాగిస్తున్న సమయంలో వేటపాలెం పంచాయతీ సిబ్బంది వచ్చి ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టే ప్రయత్నం చేయగా వారిపై దౌర్జన్యానికి దిగినారు. స్థానికులు పంచాయతీ కార్యదర్శి, రెవిన్యూ డివిజనల్ అధికారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగటం గమనార్హం. అధికార పార్టీ పేరు చెప్పుకొని పంచాయతీ గల్లీలను సైతం ఆక్రమించచడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## వెంకయ్య ఆశ్రమంలో ప్రతాప్ వర్మ అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీ వెంకయ్య ఆశ్రమంలో నాగరాజుపల్లి గ్రామవాస్తవ్యులు జంద్రాజుపల్లి ప్రతాప్ వర్మ పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి జంద్రాజుపల్లి నాగరాజు తల్లి రజని తాతయ్య జంద్రాజుపల్లి ఆంజనేయులు (నాగరాజూపల్లి సర్పంచ్) నానమ్మ, పెద్దమ్మాయి సోదరులు విజయ్ వివేక్, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం మస్తాన్ వలి, డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, ఇతరులు పాల్గొన్నారు. ప్రదీప్ వర్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దాతలకు ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ ధన్యవాదాలు తెలిపారు.



## సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్‌లో ఎంఈఓ పెద్దిరాజు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెంగపల్లి గ్రామానికి చెందిన బద్దెపూడి వెలుగొండయ్య మహాలక్ష్మమ్మ కుమారుడు బద్దెపూడి రాయుడు సతీమణి లక్ష్మీదేవిల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో హనుమంతునిపాడు మండల విద్యాశాఖాధికారులు గుర్రం పెద్దిరాజు రమణయ్యలు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీ వెంకయ్య ఆశ్రమంలో మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా గడ్డం మస్తాన్ వలి ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు స్వీట్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. గడ్డం మస్తాన్ వలి మాట్లాడుతూ మదర్ థెరిస్సా ఎంతో మంది కుష్టి రోగులకు నిరుపేదలకు ఎంతో సేవ అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నిర్మిస్తున్న 5జి సెల్ టవర్ సంస్థ పై చర్యలు తీసుకోవాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు పంచాయితీ శివారు అద్దేపల్లి గ్రామంలో దళితవాడలో పైయిత్ టెంపుల్ వెనక నిర్మిస్తున్న ప్రయివేటు 5జిసెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వద్దని భట్టిప్రోలు తహశీల్దారు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి మనోజ్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఇచ్చిన జీవో 334, 1994 చట్టంలో చేసిన నిబంధనలు ప్రకారం స్థానిక గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణానికి సమీపాన ఉన్న ఇంటి యజమానుల అనుమతి లేకుండా గ్రామస్తులు వ్యతిరేకిస్తున్న అక్రమంగా నిర్మిస్తున్న 5జి సెల్ టవర్ సంస్థ వారు మాకు అనుమతిలో ఉన్నాయని అబద్ధాలు చెప్పి సెల్ టవర్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజల నివాసప్రాంతాలకు 300 నుండి 500 మీటర్ల దూరంగా నిర్మించాల్సిన 5జి సెల్ టవర్ ను ఇళ్ల దగ్గర 20 మీటర్ల దూరంలో నిర్మించడం వల్ల దానినుండి వచ్చే రేడియేషన్ వల్ల పిల్లలు,ప్రజలు అనారోగ్యాలకు గురై క్యాన్సర్, తలనొప్పి,మతిమరుపు చర్మవ్యాధులు గురయ్యే ప్రమాదం ఉందని,భవిష్యత్ తరాలు సంతానో త్పత్తిని కోల్పోయే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలు తెలియజేశాయన్నారు.రోజు పనిచేసుకుని జీవనం సాగించే పేదలు హాస్పిటల్స్ ఖర్చులను భరించలేరని దళితవాడలోని ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దని కోరడం జరిగిందన్నారు.వినతి పత్రం ఇచ్చినవారిలో సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ,బట్టు నాగమల్లేశ్వరరావు, దానియేలు కిరణ్,ఏసోబు,ఎలీషా, జార్జి,ప్రతాప్, ప్రసన్న కుమార్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా స్థానిక మాతా కాన్వెంట్ నందు భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షులు బుర్లె సుబ్బారావు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.వేడుకల్లో భాగంగా చిన్నారులచే కృష్ణుడు వేష ధారణ చేయించి, విద్యార్థుల చే "ఉట్టి" కొట్టించడంజరిగింది. చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీచేశారు. ఉట్టి కొట్టిన విజేతలకు బహు మతులు అందించారు.ఈ కార్యక్రమంలో కూరాళ్ళ రవికు మార్,కొత్త నాగ వెంకట రవితేజ,బుర్లె వెంకట చంద్రశేఖ ర రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

## ఇసుక లారీ పట్టివేత



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: రెడ్డిపాలెం సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా రాంబోట్ల వారి పాలెం నుండి చందోలు వైపు వస్తున్న ఇసుక లారీ ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ స్వామి శ్రీనివాస్ తెలిపారు. ఇసుక లారీని మైనింగ్ అండ్ జియాలజీ శాఖకు పంపించడం జరిగింది అన్నారు. అనధికారికంగా మట్టి తవ్వకాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట సిబ్బంది ఉన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా తెలుగుదేశం పార్టీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో నీ ఎస్టి కాలనీ నందు మూడు పూరీలు అగ్నికి ఆహుతి అగ్ని ప్రమాద బాధితులకు అండగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందని మండల అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ అన్నారు.బాధితులకు తన వంతు 5000 రూపాయలు ప్రతి కుటుంబానికి సహాయం చేశారు. మండల తహసీల్దార్ మెహర్ కుమార్ చౌదరి బాధితులకు నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు వాసవి క్లబ్ సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల కర్లపాలెం లంకాకాల్వ కట్టపై నివసిస్తున్న 9 మంది కుటుంబాల జరిగిన ప్రమాదానికి స్పందించిన కర్లపాలెం వాసవి క్లబ్ బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, దుస్తులు అందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో వాసవి క్లబ్ వారు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.విజ యకుమార్ ,కోడూరు చంద్ర ,రామకృష్ణ,జి వి గుప్తా ,కూనం లక్ష్మయ్య ,కృష్ణమూర్తి ,సోమ శేఖరరావు ,గోపి ,బొమ్మిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండదండలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెంలో అగ్నిప్రమాదానికి గురైన బాధితులకు బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య భరోసా కల్పిస్తూ 9 మంది కుటుంబాలకు నూతన దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగిన 9 మంది బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం వెంటనే వారికి పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం వైసీపీ నాయకులు పఠాన్ షంషేర్, ఎండీ సాధిక్, తాతపూడి మనోహర్, కొక్కిలిగడ్డ రామరాజు, పసుపులేటి అంజి, ఆకురాతి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సర్దుబాటుపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: టీచర్ల పని సర్దుబాటు మండల స్థాయి గ్రీవెన్స్ పూర్తి చేసిన తర్వాత డివిజన్ స్థాయి సర్దుబాటు చేయాలి అన్నారు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో చైర్మన్ బడుగు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ సిహెచ్ టీవీ సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని సర్దుబాటు ప్రక్రియలో మండల స్థాయిలో గ్రీవెన్స్ పరిష్కారం కాకుండా డివిజన్ స్థాయి పని సర్దుబాటు చేసే ప్రయత్నం జరుగుతుంది. చాలా గ్రీవెన్స్ ఇప్పటికీ పరిష్కారం కాని స్థితి ఉన్నది. రోస్టర్ పాయింట్ ఆధారంగా సీనియారిటీ పై గ్రీవెన్స్ ఇతర అప్పీల్స్ ఉన్నాయి. కావున దయచేసి మండల స్థాయి గ్రీవెన్స్, మండల స్థాయి సర్దుబాటు, డివిజన్ స్థాయి గ్రీవెన్స్ తరువాత మాత్రమే డివిజన్ స్థాయి సర్దుబాటు చేయాలని ఫ్యాప్టో పక్షాన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ను కోరారు.

# ఇల్లు కాలిపోయిన యానాదులకు దుప్పట్లు, బియ్యం పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెంలోని లంక కాలవ కట్ట యానాది కాలనీలో 9 పూరి ఇల్లు పూర్తిగా కాలిపోయిన బాధితులకు యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో దుప్పట్లు, బియ్యం పంపిణి చేయటం చేశారు. బీజేపీ మాజీ మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ షైక్ కరీముల్లా, చీరాల శ్రీనివాసరెడ్డి,బీసీ జాతీయ ప్రెసిడెంట్ ఉప్పల మురళి, కట్టాసుజాత, తాజ్ఉద్దీన్, పులిపాటి రమేష్, సర్పంచ్, చీరాల ఆదిలక్ష్మి తదితరులు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ రాజేష్, బోగిరి రామారావు, గవిని దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యం.రాజ్ కిషోర్‌కి రీజిన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదోన్నతి రావడం అభినందనీయం: వినుకొండ రాజారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈశాన్య రాష్ట్రాల రీజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా యం. రాజ్ కిషోర్‌కి పదోన్నతి రావడం, సమాజం మెచ్చిన మేధావికి అరుదైన పదోన్నతి రావడం గర్వించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జెఏసి వైస్ చైర్మన్ వినుకొండ రాజారావు అన్నారు. మంగళవారం నెల్లూరులోని సింహపురి సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ హాల్లో డోలా హరిచంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మరో విశిష్ట అతిథి ధరావత్ వెంకన్న ఎయిర్ పోర్ట్ ఆఫ్ ఇండియా శంషాబాద్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ మా డిపార్ట్‌మెంట్‌లో నిబద్ధతకు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటున్న యం.రాజ్ కిషోర్‌కి రీజిన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదోన్నతి రావడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సమావేశంను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం సింహపురి సాంస్కృతిక సమాఖ్య జనరల్ సెక్రెటరీ రాంజీ నిర్వహించారు. సన్మాన గ్రహీత ఎం. రాజ్ కిషోర్ మాట్లాడుతూ కష్టాన్ని ఇష్టంతో అధిగమించి ఉన్నత పదవులు పొందానని,దీనితో సంతృప్తి పడడం లేదని, అన్నిటికంటే సమాజంలో పేద వర్గాలకు సహాయపడినప్పుడే తృప్తికరమైన జీవితం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హైటెక్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి. రమణారెడ్డి, ప్రముఖ వైద్యులు పి. రాఘవరెడ్డి, ప్రోగ్రాం అడ్వైజర్ పూడి నరేంద్ర, దుర్గి మధు, ఉప్పు భాస్కర్, విజయ ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## యోగా శిక్షకులకు ఆహ్వానం

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరంలో యోగా శిక్షకులుగా పనిచేయుటకు ఆసక్తిగల స్త్రీ, పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక వైద్యాధికారి కె. షారోనురాణి కోరారు. యోగాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేక డిప్లొమా పూర్తిచేసి అనుభవం వున్నవారికి ప్రాధాన్యత వుంటుందన్నారు. నెలలో పురుష శిక్షకులు 32 గంటలు, స్త్రీ శిక్షకులు 20 గంటలు పని వేళలుంటా యని ఎంపికైన అభ్యర్థులకు గంటకు రూ. 250లు వంతున ఎన్ఏఎం చెల్లిస్తార ని, మరిన్ని వివరాలకు 800851 4673 నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

## ఎట్రావారిపాలెం సర్పంచ్ వెంకటలక్ష్మి సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన లంకకాల్వ కట్టపై ఉంటున్న 9 కుటుంబాల వారికి ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ నూతన దుస్తులు, కూరగాయలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో చీరాల శ్రీనివాసరెడ్డి,శవనం శివరామకృష్ణారెడ్డి,ఎ ట్రా నాగిరెడ్డి, మద్దాల మునలయ్య, ఎట్రా హరిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్. కర్లపాలెం లంక కాల్వ కట్టపై అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన 9 మంది కుటుంబాల వారికి ప్రముఖ ఆక్వా వ్యాపార వేత్త నాయుడు వెంకట నారాయణ ఒక్కొక్క కుటుంబానికి 10 వేలు చప్పున 90 వేలను జడ్పీటీసీ పిట్ల వేణు గోపాల్ రెడ్డి, యానాది సంఘం నాయకులు యాకసిరి నరసింహారావు చేతుల మీదగా అందించారు.వెంకటనారాయణ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుంచాల నాగిరెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి ,కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.